

# నవభూమి

## తెలంగాణ

అనుబంధం

25 ఫిబ్రవరి,2025 మంగళవారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


# మూడు జిల్లాల్లో సీఎం
# రేవంత్ రెడ్డి పర్యటన



**హైదరాబాద్ ఫిబ్రవరి24,(నవభూమి న్యూస్):** ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం మూడు జిల్లాల్లో పర్యటించనున్నారు. నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న నరేంద్రరెడ్డి తరఫున ప్రచారం నిర్వహిస్తారు. ఈ రోజు ఉదయం 11 గంటలకు నిజామాబాద్ సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటలకు మంచిర్యాలకు చేరుకుని ప్రచార సభలో ప్రసంగిస్తారు. సాయంత్రం 4 గంటలకు కరీంనగర్ సభలో మాట్లాడతారు. గతంలో ఈ నియోజకవర్గానికి ఎమ్మెల్సీ ఎన్నికల జరిగినప్పుడు కాంగ్రెస్ ప్రతిపక్షంలోఉన్నా జీవన్ రెడ్డి గెలిచారు. ఈ సారి పార్టీ అధికారంలో ఉన్నందున సిట్టింగ్ ఎమ్మెల్సీ స్థానాన్ని గెలిచితీరాలని ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ముఖ్యమంత్రితోపాటు పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, జిల్లాల మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర్ రాజా నర్సింహ, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, జూపల్లి కృష్ణారావు, కొండ సురేఖ, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. సభలకు పట్టభద్రులు భారీగా తరలి రావాలని టీపీసీసీ పిలుపిచ్చింది. కాగా కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికను సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. సిటింగ్ స్థానాన్ని నిలబెట్టుకునేందుకు పార్టీ అభ్యర్థి నరేందర్‌రెడ్డి తరఫున స్వయంగా ప్రచారం చేపట్టనున్నారు. సోమవారం ఒక్కరోజే ఏకంగా మూడు జిల్లాలు పర్యటించి ప్రచార సభల్లో పాల్గొంటున్నారు. ఉదయం హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి ఉదయం 11.30 గంటలకు నిజామాబాద్‌కు చేరుకుని అక్కడి ప్రచార సభలో పాల్గొననున్నారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు మంచిర్యాలకు చేరుకుని అక్కడి ప్రచార సభలో మాట్లాడతారు. సాయంత్రం 4 గంటలకు కరీంనగర్ చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తారు. ఈ మూడు జిల్లాల్లో సభలను ఆయా జిల్లాలకు చెందిన పట్టభద్రులు, కార్యకర్తలతో ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ గెలుపు కోసం నాలుగు ఉమ్మడి జిల్లాల మంత్రులు, ఇన్‌చార్జ్ మంత్రులు, పార్టీ ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. ఇక సీఎం రేవంత్ రెడ్డి సైతం దిగనుండటంతో ఎన్నిక రసవత్తరంగా మారింది.

కాగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి ముఖ్యమంత్రి వస్తున్నారంటే ఓటమిని అంగీకరించినట్లేనని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ప్రచారానికి రావాలని కాంగ్రెస్ నేతలు బెదిరిస్తున్నారని.. బెదిరిస్తే ఓట్లు పడతాయా అంటూ ప్రశ్నించారు. కాగా ఎన్నికల ప్రచారం గడువు మంగళవారంతో ముగుస్తుంది. 27న ఎన్నికలు జరుగుతాయి.

**వారిని ఎప్పుడు అరెస్ట్ చేస్తారు. బండి సంజయ్‌కు రేవంత్ మాస్ సవాల్**

**మంచిర్యాల:** ఫోన్ ట్యాపింగ్ కేసుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్‌ను ఎందుకు అరెస్టు చేయడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ అంటున్నారని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసును పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి అనుకూలంగా వాడుకున్నారని.. గొర్రెల కుంభకోణాన్ని ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో వాడు కుంటున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో అమెరికాలో ఉన్న ప్రభాకర్ రావును ఎందుకు తీసుకు రావడం లేదని బండి సంజయ్‌ను ప్రశ్నించారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులను ఎప్పుడు తీసుకువస్తారో బండి సంజయ్ చెప్పాలని నిలదీశారు. గొర్రెల స్కీమ్‌లో తాము కేసులు పెడితే ఈడీ మొత్తం ఫైళ్లను తీసుకెళ్లిందని...అందులో నిందితులను ఎప్పుడు అరెస్టు చేస్తారో చెప్పాలని నిలదీశారు. ఇవాళ(సోమవారం) మంచిర్యాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్, బీజేపీ పార్టీలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎందకు పోటీ చేయడంలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో పోటీ చేయకుండా బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్‌రావులు కాంగ్రెస్‌ను ఓడించాలని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. పట్టభద్రులు గుండెలపై చేయి పెట్టుకుని ఆలోచించాలని కోరారు. కేసీఆర్ కుటుంబమంతా పట్టభద్రులే...మీరు ఎవరికి ఓటు వేస్తున్నారో చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఢిల్లీలో జరిగిన మంతనాలు ఏమిటో బీఆర్ఎస్ నేతలు చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి నిలదీశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ డిపాజిట్లను పోగొట్టుకుని ఎనిమిది చోట్ల బీజేపీ ఎంపీలను గెలిపించారని ఆరోపించారు. గెలిచిన బీజేపీ ఎంపీలు, ఏడుగురు ఎమ్మెల్యేలు తెలంగాణ రాష్ట్రానికి తెచ్చింది ఏమిటో... మోదీ ఇచ్చింది ఏమిటో చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మోదీ ప్రధాని అయినప్పటి నుంచి తెలంగాణకు ఏం చేశారని నిలదీశారు. తుమ్మిడి హట్టి వద్ద ప్రాజెక్టుకు మహారాష్ట్ర నుంచి అనుమతి ఎందుకు ఇప్పించలేదని సీఎం రేవంత్‌రెడ్డి అడిగారు.

బీజేపీకి పట్టభద్రుల ఓట్లు అడిగే హక్కు లేదు

"ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధి చేయాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. అభివృద్ధి, సంక్షేమం, ఉపాధి విషయంలో మేం చెప్పింది నిజమనిపిస్తే కాంగ్రెస్‌కు ఓటు వేయండి...అబద్ధమనిపిస్తే మీకిష్టమైన వారికి ఓటు వేయండి. బీజేపీ నేతలకు పట్టభద్రుల ఓట్లు అడిగే హక్కు లేదు. ఐటీఐ టెక్నాలజీని ఏటీసీలుగా అప్ గ్రేడ్ చేశాం. పట్టభద్రులకు ఉద్యోగాలు రావాలని యంగ్ ఇండియా స్కిల్డ్ యూనివర్సిటిని ఏర్పాటు చేశాం. మోదీ నిర్లక్ష్యం వల్ల ఓలింపిక్‌లో ఒక్క స్వర్ణం కూడా దక్కలేదు.. అదే సౌత్ కొరియాలో 34వచ్చాయి, అందుకే మట్టిలోని మాణిక్యాలను వెలికి తీయాలని తెలంగాణలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసుకున్నాం. ఆదిలాబాద్‌కు యూనివర్సిటీ రావాలంటే పట్టభద్రుల అభ్యర్థి నరేందర్ రెడ్డికి ఓటు వేయాలి. నాడు వరి వేస్తే ఉరి అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు... మేం అధికారంలోకి రాగానే అదే రైతులకు రూ. 500బోనస్ చెల్లిస్తున్నాం. కేసీఆర్ రైతు బంధును ఎగ్గోట్టి పారిపోతే.... రూ.6వేల కోట్లకు పైగా మేము అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల ఖాతాలో వేశాం. పదేళ్లలో కేసీఆర్ ఎప్పుడైనా స్వయం సహాయక సంఘాలను పట్టించుకున్నారా... .?? ఆలోచించండి. పదేళ్లు కేసీఆర్‌ను చూశారు.. రూ.7లక్షల కోట్లు అప్పు చేశారు.. ఆయన చేసిన తప్పులకు ప్రతి నెలా రూ. 6500 కోట్ల వడ్డీ కడుతున్నాం.. ఏడాదికి రూ.75వేల కోట్ల భారం పడుతుంది. రాష్ట్రాన్ని నాశనం చేశాడు. కాంగ్రెస్‌ను ఓడించాలని ప్రచారం చేస్తున్నారు. అంటే బీజేపీని గెలిపించాలనే కదా. రాష్ట్రాన్ని దివాళా తీయించి ఫామ్ హౌస్‌లో పడుకున్నాడు. నేను మోదీతో కొట్లాడుతుంటే కేసీఆర్ సందేట్లో సడే మియలా నా కాళు పట్టుకుని లాగుతున్నాడు. ఇదంతా మోదీ కోసం కాదా. .?? నరేందర్ రెడ్డి ఒక వేళ ఓడితే కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే నష్టం లేదు. మోదీకి నిజంగా ఎస్సీలపై చిత్తశుద్ధి ఉంటే ఎందుకు పార్లమెంట్లో చట్టం చేయడం లేదు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఎందుకు మోదీని అడగడం లేదు. హైదరాబాద్‌లో మెట్రో విస్తరణను అడ్డుకుంటుంది కిషన్ రెడ్డినే. మూసీ ప్రక్షాళనకు అనుమతి ఇవ్వడం లేదు

# అంతా నా ఇష్టం!

- మాజీ ప్రజా ప్రతినిధి.. అయితే అక్రమ నిర్మాణం చేసుకోవచ్చా..!?
- నన్నెవరూ ఏం చేయలేరు అనుకునేంతగా ఆ నేతకు ఎవరిచ్చారు ఈ ధైర్యం..!?
- కీసర మండలం నర్సంపల్లి గ్రామ పరిధిలో భారీ అక్రమ షెడ్డు నిర్మాణం ఆక్రమణదారుడు నిర్వాకం.!
- విందులు వినోదాలు.. ఇది అక్రమ నిర్మాణ దారుల నిర్వాకం. డబ్బు బాగా ఉంటే రోజూ వీళ్ళకు పండుగే కదా..!
- ప్రజా ప్రతినిధి... మాజీ అయిన ఇంకా ఆ.. ఇది తగ్గనట్టుంది..!?
- దమ్మాయిగూడ మున్సిపల్ అధికారులు చూస్తూ ఉన్నారా!? లేక పట్టించుకోవడం లేదా..!?ఒకసారి నజర్ వేయండి సార్
- దమ్మాయిగూడ స్థానిక ప్రజల ఆగ్రహ జ్వాలలు..!





**దమ్మాయిగూడ,ఫిబ్రవరి24,(నవభూమి న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల పరిధిలోని నర్సంపల్లి గ్రామంలోని దమ్మాయిగూడ మున్సిపాలిటీలో భారీ అక్రమ షెడ్ నిర్మాణం జరుగుతూనే ఉంది...? ఈ అక్రమ షెడ్‌పై సంబంధిత అధికారులు ఎంత చెప్పినా, వాళ్ళ మాటలు పట్టించుకోని ఈ మాజీ ప్రజా ప్రతినిధి నన్నెవరూ ఏం చేయలేరానే ధోరణి..!? నా ఇష్టం వచ్చినట్టు చేసుకుంటా !?నన్ను అడిగేది ఎవరు !?అంటూ హుకుం చలాయిస్తూ తన ఇష్టం వచ్చినట్టుగా ప్రవర్తిస్తున్నారు..! అధికారులు ఆర్డర్ వేసినా అది పేపర్ కు మాత్రమే కాకుండా పనుల్లోనూ ఆచరణాత్మకంగా పకడ్బందీగా సిబ్బంది పనిచేస్తున్న ఈయన గారి వైఖరి మారడం లేదు ఎందుకు? ఇదే కాకుండా ఎన్నో అక్రమ నిర్మాణాలు కూల్చివేసిన ఘనత అధికారులకు ఉంది. కానీ ఈ అక్రమ షెడ్ ను కూల్చేయడం కానీ నిర్మాణదారుడుని ఏం చేయలేకపోతున్నారు..! ఇక ఇదే అధనుగా తీసుకున్న ఈ అక్రమ షెడ్డు నిర్మాణదారుడు కాసులవర్షం కురిపిస్తున్నాడో ఏమో తెలియదు. కానీ కరెన్సీ కట్టల మధ్య తులతూగుతూ ఎదేచ్ఛగా అక్రమ షెడ్డు నిర్మాణానికి పూనుకుంటూ మునిసిపల్ అధికారులకు సవాలు విసురుతున్నాదీయన...? ఇకనైనా మునిసిపల్ అధికారులు ఇతని అక్రమ షెడ్ నిర్మాణం పై తగిన చర్యలు తీసుకోవాలని మునిసిపల్ సిబ్బందిని స్థానిక ప్రజలు, నాయకులు వేడుకుంటున్నారు

# మటన్ చేపల ధరలకు రెక్కలు

హైదరాబాద్-నవభూమిబ్యూరో

హైదరాబాద్‌లో చికెన్ ధరలు అంతకంతకూ పడిపోతుం డటంతో మటన్, చేపల ధరలకు రెక్కలొచ్చాయి. ఈ ధరాభారం తట్టుకోలేక జనాలు గగ్గోలు పెడుతున్నారు. బర్డ్ ఫ్లూ కారణంగా గత కొన్ని రోజులుగా ప్రజలు చికెన్ పేరు చెబితే భయపడిపోయే పరిస్థితి వచ్చింది. అంత ఆందోళన అవసరం లేదని నిపుణులు చెబుతున్నా పరిస్థితిలో మార్పుల రాలేదు. దీంతో, కోళ్ల ఫారం యజమానుల పరిస్థితి ఇబ్బందికరంగా మారింది. గత వారం రోజుల్లో మటన్‌కు డిమాండ్ ఏకంగా 40 శాతం పెరిగిందని షాపుల నిర్వాహకులు చెబుతున్నారు. ఫలితంగా వాటి రేట్లు కూడా 17 శాతం మేర పెరిగాయి. వారం క్రితం కేజీ మటన్ ధర రూ.850 కాగా ప్రస్తుతం అది రూ.1000కి చేరుకుంది. చేపల ధరల్లో కూడా ఇదే మార్పులు కనిపిస్తున్నాయని వ్యాపారులు చెబుతున్నారు.

# రైతుల కష్టాలు చూసి మోటార్లు ఇప్పించిన యువరైతు ఎర్రగుళ్ల నాగులు



**చేగుంట ఫిబ్రవరి 25 నవభూమి-** మెదక్ జిల్లా చేగుంట మండల లోని బోనాల రైతుల కష్టాలు చూసి మనసు చెల్లించి రైతులు పడే కష్టం ఎవరు పడొద్దు అన్న ఉద్దేశంతో పొట్ట దశలో పొలాలు ఎండిపోవడం చూసి రైతుల కష్టం తీర్చడం కోసం నాలుగు మోటర్లు ఇప్పించి రైతుల కలలో ఆనందాన్ని చూసిన యువరైతు ఎర్రగుళ్ల నాగులు ఈ సందర్భంగా మాట్లాడుతూ బోనాల గ్రామంలో ఉన్న రైతులకు ఇబ్బంది ఉన్న కొంత మంది రైతులతో మాట్లాడి రైతులకు కావలసిన మోటార్లు అందించారు కాళేశ్వరం కెనాల్ ద్వారా వచ్చే నీరుకు మోటర్ వేసి రైతుల పొలాల్లో నీరు అందేలా చూసుకోవాలన్న ఉద్దేశంతో రైతులకు మోటర్లు ఇప్పించారు సోమవారంరోజు వాటిని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎర్రగుళ్ల నాగులు నర గణేష్ వెంకటరమణ హరిబాబు నర్సింలు శ్రీనివాస్ మహమ్మద్ రఫీ తదితరులు రైతులు పాల్గొన్నారు

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయురాలికి సన్మానం



**రామగిరి-నవభూమి:** రామగిరి మండలం సెంటినరీ కాలనీ, మండల ప్రాథమిక పాఠశాల నుండి బదిలీపై వెళ్లిన వకుళాపురం వాణి కి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఈశ్వరమ్మ, ఉపాధ్యాయులు సతీష్, (సి ఆర్ పి) మమత మరియు విద్యార్థులు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు టి. శోభన్ రావు మరియు ఎ.రవి, పిఆర్టియు జనరల్ సెక్రటరీ పాల్గొని వాణి ని శాలువాతో సత్కరించి సన్మానించారు

# అక్రమ ఇసుక రవాణా చేసిన ట్రాక్టర్లపై కేసు నమోదు



**పరిగి, ఫిబ్రవరి 24 (నవభూమి)** అనుమతులు ఒకచోట తీసుకొని మరొకచోటకు ఇసుక అక్రమ రవాణాకు పాల్పడిన వాహనాలపై కేసు నమోదు చేసిన సంఘటన దోమ మండల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ సందర్భంగా ఎస్ ఐ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చటపరమైన చర్యలు తప్పవని ఇసుక తరలింపు కోసం అనుమతులు తప్పనిసరి తీసుకోవాలని ఎస్ ఐ ఆనంద్ కుమార్ అన్నారు

# మహాశివరాత్రి సందర్భంగా 2 రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలు

**ఎర్రుపాలెం, నవభూమి, ఫిబ్రవరి 24:** మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో మహాశివరాత్రి సందర్భంగా రెండు రాష్ట్రాల స్థాయిలో కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్టు ఆసక్తిగల క్రీడాకారులు పాల్గొనవచ్చునని ఆలయకమిటీ అధ్యక్షులు యన్నం పిచ్చిరెడ్డి సోమవారం తెలిపారు.

# పట్టభద్రులైన నిరుద్యోగులకు ఉద్యోగాలు సృష్టించే వారికి పట్టభద్రుల మద్దతు




**చేగుంట ఫిబ్రవరి 25 నవభూమి-** చేగుంటలో ప్రచారం నిర్వహించిన ఓయూ జేఏసీ నాయకులు, ఓయూ జేఏసీ నాయకులు రాష్ట్ర నాయకులు జోగినాథ్ యాదవ్,బాలసాయి హరిప్రసాద్ రాష్ట్రంలో జరుగుతున్న పట్టభద్రుల ఎలక్షన్ లో భాగంగా అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పట్టం కడదామని నిరుద్యోగ జేఏసీ తరపున జోగినాథ్ యాదవ్ ,బాలసాయి హరిప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎలక్షన్లో పారిశ్రామికవేత్తలకు సమాజ సేవకులకు జరుగుతున్న ఎలక్షన్లు గా అభివర్ణించారు ప్రస్తుతం పోటీలో ఉన్న మూడు పార్టీల అభ్యర్థులు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తరఫున బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి మరియు ప్రసన్న హరికృష్ణ పోటీలో ఉన్న విషయం తెలిసిందే. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి నిరుద్యోగుల కృషి వెలకట్టలేనిది కావున పార్టీ నిరుద్యోగులకు అండగా ఉండటంతో నిరుద్యోగులంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారు కావున కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి నిరుద్యోగ సంఘాలన్నీ మద్దతునిస్తున్న విషయం తెలిసిందే. ప్రసన్న హరికృష్ణ ను ముక్తకంఠంతో ఓడిద్దాము. ప్రసన్న హరికృష్ణ అనే వ్యక్తి కేవలం అశోక్ నగర్ కేంద్రంగా విద్యార్థులకు అధిక ధరలకు బుక్స్ పంపిణీ చేయడం తప్ప విద్యార్థులకు చేసిందేమీ లేదని కేవలం సోషల్ మీడియాలో మాత్రమే దుష్ప్రచారం చేసే వ్యక్తిగా గుర్తింపు పొందారు. ఆయన సమాజానికి విద్యార్థులకు చేసిన సేవా కార్యక్రమాలు ఏమిటో చూపాలని వికాస నాయకులు హెచ్చరించారు గత ప్రభుత్వంలో విద్యార్థులు సమస్యల పరిష్కారానికై రోడ్ ఎక్కిన దాఖలాలు ఎన్నో ఉన్నప్పటికీ ఏ ఒక్కరోజు విద్యార్థుల పక్షాన నిలబడలేదు జాబ్ క్యాలెండర్ విషయంలో నిరుద్యోగుల డిమాండ్ల పైన మద్దతు ఎక్కడా తెలుపలేదు. అలాంటి వ్యక్తిని ఈరోజు అభ్యర్థిగా ఎలా గెలిపిద్దామని పట్టభద్రులు ఆలోచించాలని తెలిపారు. విద్యా సేవకుడిగా అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మద్దతిద్దమన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి రాష్ట్రవ్యాప్తంగా మద్దతు పెరుగుతూ ఉంటుంది. ఎందుకంటే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిరుద్యోగుల పక్షాన ఎన్నో నోటిఫికేషన్లు ఇచ్చారని విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ నిరుద్యోగులతో స్నేహపూరిత వాతావరణాన్ని కొనసాగిస్తుంది. నిరుద్యోగుల నమ్మకాన్ని నిలబెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ అభ్యర్థికి అండగా నిలుస్తామని భారీ మెజారిటీతో విద్యా సేవకుడిగా పేరుందిన నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించడంలో నిరుద్యోగులమంతా ఒక్కటైయ్యమని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ సంఘాలు నరేందర్ రెడ్డి వైపు నిలవడం సంతోషదాయకమని పేర్కొన్నారు. పారిశ్రామికవేత్త అంజిరెడ్డి అవసరమా అని ప్రశ్నించారు. పారిశ్రామికవేత్తగా పేరుందిన బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి విద్యార్థుల సమస్యలపై ఏ విధమైన పోరాటం చేయని అభ్యర్థికి పట్టభద్రులైన విద్యార్థులకి ఏమి సంబంధమని ఒకవేళ అంజిరెడ్డి గెలిస్తే తన వ్యాపార సామ్రాజ్యాన్ని పెంచుకోవడానికి మాత్రమే తన పదవిని ఉపయోగిస్తారని విద్యార్థులకు మాత్రం ఎలాంటి సహాయ సహకారాలు ఉండవని స్పష్టంగా తెలుస్తుంది కావున ఇలాంటి పారిశ్రామికవేత్తలకి ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చిన అధిష్టానానికి పట్టభద్రులందరూ తగిన గుణపాఠం చెప్పాలని కోరారు.

# పెండింగ్లో ఉన్న బిల్లులు సకాలంలో చెల్లించి సర్పంచులను ఆదుకోవాలి

- **మండల ఉప సర్పంచుల సంఘం అధ్యక్షులు పట్లోళ్ల వరప్రసాద్ రెడ్డి డిమాండ్**





**మోమిన్ పేట (నవభూమి)-** గ్రామాలలో సర్పంచులు చేసిన అనేక అభివృద్ధి కార్యక్రమాలకు బిల్లులు సకాలంలో వస్తాయని ఆశతో అభివృద్ధి పనులను మిత్తికితెచ్చిన డబ్బులతో పూర్తి చేశారు కానీ ఇప్పటివరకు పూర్తి బిల్లులు రాక పలువురు సర్పంచులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని మోమినిపేట మండలం ఉప సర్పంచ్ సంఘం అధ్యక్షులు పట్లోల్ల వరప్రసాద్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అందులో భాగంగానే మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామ సర్పంచ్ సంగమ్మ గ్రామంలో స్మశాన వాటిక డంపింగ్ యార్డ్ సిసి రోడ్లు సైడ్డ్రైయిన్లు పూర్తిచేయడం కోసం సుమారు 50 లక్షలు అయినాయి .అందులో సగం బిల్లులు వచ్చాయి ఇంకా సగం బిల్లులు పెండింగ్ లోఉన్నాయనివెంటనే పెండింగ్ లో ఉన్న మిగతా బి ల్లులు చెల్లించాలని ఆమె అన్నారు. ఇలాంటి పరిస్థితి ప్రతి గ్రామ పంచాయతీ సర్పంచ్ లకుఉన్న దుర్భరమైన పరిస్థితి ఉందన్నారు వెంటనే బిల్లులు చెల్లించి సర్పంచులను ఆదుకోవాలని వరప్రసాద్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు

**రామగిరి-నవభూమి:** లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ మరియు రేకుర్తి కంటి హాస్పిటల్ కరీంనగర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ముత్తారం మండలం లక్కారం గ్రామంలో క్లబ్ కార్యదర్శి అబ్బు కేశవరెడ్డి సహకారంతో కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో 60 మంది పాల్గొనగా క్లబ్ డైరెక్టర్ డాక్టర్ శరణ్య మారుతి యాదవ్, టెక్నీషియన్ ప్రభాకర్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించి 30 మందిని ఆపరేషన్ కోసం ఎంపిక చేయగా వారిని ఉచిత బస్సు సౌకర్యం కల్పించి కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రికి పంపడం జరిగిందన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని, భవిష్యత్తులో మరిన్ని కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి సహకరించిన రేకుర్తి కంటి హాస్పిటల్ చైర్మన్ కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ చిదుర సురేష్ గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు క్లబ్ అధ్యక్షులు మొలుమూరు శ్రీనివాస్ తెలిపారు.



ఈ కార్యక్రమంలో డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, క్లబ్ సభ్యులు పరాంకుశం శ్రీనివాస చారి, ముత్తారం మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌళి, విష్ణు గౌడ్, కుమారస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దారుణ హత్య

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 24:** చేతబడి, మంత్రాలు చేస్తున్నాడనే అనుమానంతో ఓ వ్యక్తిని కొట్టి చంపారు. ఈ హత్య కేసులో ఓ రౌడీ షీటర్ తో సహా 5గురు వ్యక్తులను చందానగర్ పోలీసులు అరెస్టు చేశారు. శేరిలింగంపల్లిలోని నెహ్రూ నగర్ లో నివసిస్తున్న నజీర్ చేతబడి, మంత్రాలు చేస్తున్నాడని ఫక్రుద్దీన్ అనే వ్యక్తి అనుమానించాడు. అతని ఆరోగ్యం బాగా లేకపోవడం, ఇంట్లో ఓ శుభకార్యం నిలిచిపోవడం తదితర కారణాల వల్ల నజీర్ పై ఫక్రుద్దీన్ కక్ష్య పెంచుకున్నాడు. పాపిరెడ్డి కాలనీలో నివసిస్తున్న రౌడీ షీటర్, ఇతర మిత్రులకు విషయం చెప్పి అతన్ని అంతమొందించాలని పథకం వేశారు. ఈనెల 21వ తేదీన మద్యం తాగడానికి వెళదామని నమ్మించి నజీర్ ను గోపీ నగర్ చెరువు వద్దకు ఫక్రుద్దీన్ తీసుకెళ్లాడు. అప్పటికే అక్కడ కాపు కాస్తున్న రౌడీ షీటర్ బురాన్, కలీం, అజహర్, అలీ అందరూ కలిసి చేతబడి ఎందుకు చేస్తున్నావని నజీర్‌ను తీవ్రంగా మందలించారు. కర్రతో చితకబా దడంతో ఒళ్లంతా రక్తం కారుతుండగా పారిపోవడానికి ప్రయత్నించిన నజీర్ ను మళ్లీ పట్టుకున్నారు. పరిస్థితి విషమంగా ఉండడంతో భయాందోళనకు గురై కొండాపూర్ లోని ఆసుపత్రికి తీసుకెళ్లారు. నజీర్ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు.

## ఘనంగా శ్రీను బాబు జన్మదిన వేడుకలు



**రామగిరి-నవభూమి:** రామగిరి మండలం ఐఎన్టియుసి శ్రీపాద భవనం లో యువ నాయకులు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు శ్రీను బాబు జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీను బాబు పుట్టినరోజు సందర్భంగా కోదండ రామాలయంలో పూజలు నిర్వహించి అర్చన చేపించడం జరిగింది, అనంతరం శ్రీపాద భవనం లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం నాగేపల్లి మరియు బేగంపేట్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్ మరియు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది.అలాగే బేగంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేశారు. అనంతరం మండల నాయకులు మాట్లాడుతూ శ్రీను బాబు ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మేడిపల్లి భూముల ఎంజాయ్మెంట్ సర్వేని అడ్డుకున్న గ్రామ రైతులు



**రామగిరి-నవభూమి:** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ మేడిపల్లి శివారులోని భూములను ఎంజాయ్మెంట్ సర్వే కోసం వచ్చిన రెవెన్యూ అధికారులను రత్నాపూర్ గ్రామ ప్రజలు అడ్డుకున్నారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం మేడిపల్లి శివారులోని భూములను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడానికి నోటీసులు విడుదల చేసిన విషయం విధితమే. దీని విషయంపై పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆదేశాల మేరకు సోమవారం రోజు ఫీల్డ్ మీదికి వచ్చిన రెవెన్యూ అధికారులను గ్రామ రైతులందరూ కలిసి అడ్డుకున్నారు. ఈ సర్వే చేసేందుకు రైతులందరూ నిరాకరించారు. ఈ భూములను ఇచ్చే ప్రసక్తే లేదని అధికారులతో తన గోడు వెళ్లబుచ్చుకున్నారు. దీంతో అక్కడికి వచ్చిన అధికారులు తమ పై అధికారులతో ఈ విషయంపై చర్చించి అధికారుల సూచన మేరకు అక్కడి నుండి వెళ్లిపోవడం జరిగింది. అనంతరం రైతులందరూ కలిసి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్దకు వెళ్లి అసిస్టెంట్ కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చి ఆర్డిఓ ని కలిసి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు కొండు లక్ష్మణ్, మండల శంకర్, భద్రపు కృష్ణమూర్తి, భద్రపు శ్రీనివాస్, బర్ల వెంకన్న, కొవ్వూరి సురేష్, గేల్లు కృష్ణ, మండల శ్రీనివాస్, జక్కుల శివకుమార్, జక్కుల సది, తోట్ల రాయమల్లు, దాసరి నరేష్, ఎరుకలి బక్కయ్య, కొప్పుల కృష్ణకర్, మేడగొండ మహేష్, మధుకర్, బెజ్జల రాజయ్య, కండె గట్టయ్య, శ్రీనివాస్ అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు

## క్వీన్స్ లాండ్ (ఆస్ట్రేలియా)లో కీలక
# ఖనిజాల ఉత్పత్తి రంగంలో అవగాహన

- 11 రకాల కీలక ఖనిజాల ఉత్పత్తికి పరస్పర సహకారం
- తెలంగాణ-క్వీన్స్ ల్యాండ్ ల సంయుక్త మైనింగ్‌కు నోడల్ ఏజెన్సీగా సింగరేణి
- సింగరేణిలో అధికోత్పత్తి, ఆధునిక రక్షణ సాంకేతికత, శిక్షణలో క్వీన్స్ లాండ్ సహకారం
- క్వీన్స్ ల్యాండ్ రాష్ట్ర ప్రతినిధి బృందంతో జరిగిన సమావేశంలో
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్కమల్లు
- కీలక ఖనిజాలు, మైనింగ్ రంగంలో తెలంగాణకు పూర్తి సహకారం - క్వీన్స్ లాండ్ మంత్రి శ్రీమతి రోస్ బేట్స్





**రామగిరి-నవభూమి:** భారతదేశంలో కీలక ఖనిజాల మైనింగ్ లో తెలంగాణ రాష్ట్రం ప్రధాన భూమిక పోషించనుందని, ఈ నేపథ్యంలో క్వీన్స్ లాండ్ (ఆస్ట్రేలియా) ప్రభుత్వంతో కీలక ఖనిజాల టెక్నాలజీ, మైనింగ్ రంగంలో పరస్పర సహకారం, భాగస్వామ్యానికి ముందడుగు వేయడం గొప్ప శుభ పరిణామమని, ఇది తెలంగాణ రాష్ట్ర మైనింగ్ చరిత్రలో కీలక మైలురాయిగా నిలిచిపోనున్నదని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి క్వీన్స్ లాండ్ బృందానికి తన అభినందనలు తెలియజేశారని పేర్కొన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో సోమవారం నాడు క్వీన్స్ ల్యాండ్ (ఆస్ట్రేలియా) రాష్ట్ర ఆర్థిక, వాణిజ్య, ఉపాధి, శిక్షణ శాఖ మంత్రి రోస్ బేట్స్, ఆ రాష్ట్ర అధికారుల బృందంతో నిర్వహించిన కీలక ఖనిజాల ఉత్పత్తి, వ్యాపార విస్తరణ అవకాశాల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశంలో విద్యుత్ వాహనాలు సోలార్ విద్యుత్, బ్యాటరీ స్టోరేజ్ సిస్టమ్ లకు విపరీతమైన డిమాండ్ ఉన్న నేపథ్యంలో ఈ రంగానికి అవసరమైన వనడియం, కోబాల్ట్, ఇండియం, క్రోమియం, టైటానియం వంటి 11 రకాల కీలక ఖనిజాలు ఎంతో అవసరమై ఉన్నాయని, ఇప్పటివరకు ఈ కీలక ఖనిజాలను విదేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నామన్నారు. అయితే ఈ ఖనిజాల లభ్యత క్వీన్స్ లాండ్ లో అధికంగా ఉన్నందున వీటి ఉత్పత్తి, విక్రయానికి పరస్పర లబ్ధి చేకూరే వ్యాపార ఒప్పందంపై ప్రాథమికంగా అవగాహనకు వచ్చామన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రం 2029-30 నాటికి 20,000 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ లక్ష్యాన్ని సాధించడం ద్వారా దేశానికే అదర్శప్రాయంగా నిలవాలని ప్రణాళికలు అమలు జరుపుతోందని, ఈ విషయంలో క్వీన్ లాండ్స్ సహకారం తీసుకునే అవకాశం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం క్వీన్స్ ల్యాండ్ మధ్య సంయుక్త మైనింగ్ మినరల్ వ్యాపారానికి సింగరేణి సంస్థ ఒక నోడల్ ఏజెన్సీగా నియమిస్తున్నామన్నారు. సింగరేణి సంస్థ ఇప్పటికే క్వీన్స్ లాండ్స్ తో రక్షణకు సంబంధించి సిమ్టార్స్ తో, మైనింగ్ టెక్నాలజీకి సంబంధించి సి.ఎస్.ఐ. ఆర్.ఓ. తదితర సంస్థలతో ఒప్పందాలు చేసుకొని సేవలు పొందుతుందని, ఇప్పుడు క్వీన్స్ ల్యాండ్ మంత్రి సమక్షంలో కీలక ఖనిజాల వెలికితీత, భారీ ఖనిజ ఉత్పత్తి యంత్రాలు సాంకేతికత, రక్షణ పెంపుదలకు, వెంటిలేషన్ మెరుగుదల, ఎక్కువ లోతులో ఉన్న బొగ్గు నిల్వల తవ్వకానికి సంబంధించి ఆధునిక సాంకేతికత తదితర అంశాలపై పరస్పర అవగాహనతో వ్యాపార ఒప్పందం కోసం ముందుకు పోతుందన్నారు. త్వరలోనే పై అంశాలపై అధ్యయనం అవగాహన కోసం సింగరేణి నుంచి బృందాన్ని క్వీన్స్ లాండ్ కు పంపుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో క్వీన్స్ ల్యాండ్ ఆర్థిక వాణిజ్య శిక్షణ ఉపాధి శాఖ మంత్రి రోస్ బేట్స్ మాట్లాడుతూ మైనింగ్ రంగంలో అపారమైన అనుభవం ఉన్న సింగరేణితో ఇప్పటికీ తమతో గల సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి ఇక్కడికి రావడం జరిగిందన్నారు. కీలక ఖనిజాలైన కోబాల్ట్, టైటానియం, గ్రాఫైట్, క్రోమియం, టంగ్ స్టన్, యాంటీమోనీ, రీనియం, ఇండియంతో పాటు రేర్ ఎర్త్ మినరల్స్ వంటి కీలక ఖనిజాలను తమతో కలిసి ఉత్పత్తి చేయడానికి ఉమ్మడి భాగస్వామ్యంపై ప్రాథమికంగా అవగాహనకు వచ్చామన్నారు. సౌర విద్యుత్, పవన విద్యుత్ రంగాలలో తమ తరఫున పూర్తిగా సహకరిస్తామన్నారు. తెలంగాణ-క్వీన్స్ లాండ్ రాష్ట్ర తమ మైనింగ్ మినరల్ వనరుల సద్వినియోగ వ్యాపారాలకు నోడల్ అధికారులను నియమిస్తామని రోస్ బేట్స్ తెలిపారు. మార్చి నెలలో క్వీన్స్ లాండ్‌లో పెద్ద ఎత్తున నిర్వహించే వ్యాపార సదస్సుకు రావాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి ఆహ్వానం పలికారు. ఈ సమావేశానికి సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ స్వాగతం పలుకుతూ సింగరేణి వ్యాపార విస్తరణ చర్యలు అవకాశాలు అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఆస్ట్రేలియా మంత్రి రోస్ బేట్స్ తో పాటు క్వీన్స్ లాండ్ ప్రభుత్వ చీఫ్ ఆఫ్ స్టాఫ్ మైఖేల్ నెగెర విచ్, వాణిజ్య పెట్టుబడుల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జస్టిన్ మెక్ గోవాన్, సౌత్ ఏషియా పెట్టుబడుల సీనియర్ కమిషనర్ అభినవ్ భాటియా, సౌత్ ఏషియా సీనియర్ డైరెక్టర్ మునిష్ కౌశల్, సింగరేణి సంస్థ నుండి డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ కె.వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ అండ్ జీఎం కో-ఆర్డినేషన్ ఎస్.డి.ఎం.సుభాని, జనరల్ మేనేజర్ సి. పి. మనోహర్, జనరల్ మేనేజర్ మార్కెటింగ్ డి.రవి ప్రసాద్ పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎన్నికల కోడ్ వర్తించదు

**రామగిరి-నవభూమి:** రామగిరి మంథనిలో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ను యదేచ్ఛగా ఉల్లంఘిస్తుంటే అధికారులు చోద్యం చూస్తున్నారు. రామగిరి మండలంలోని నాగేపల్లి, బేగంపేట్ తదితర ప్రభుత్వ పాఠశాలల్లో మంత్రి శ్రీధర్ బాబు తమ్ముడు శ్రీనుబాబు జన్మదినం సందర్భంగా విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు పంపిణీ చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా హైదరాబాద్ లోని ప్రభుత్వ పాఠశాలలో చెట్లు నాటితే ప్రధానోపాధ్యాయురాలి ని సస్పెండ్ చేసిన అధికారులు కాంగ్రెస్ ఉల్లంఘనలకు మాత్రం వత్తాసు పలుకుతున్నారు. తన జన్మదిన వేడుకలకు కోడ్ ను అడ్డుగా చూపిన అధికారులు కాంగ్రెస్ ఎన్నికల కోడ్ ఉల్లాంఘిస్తున్నా సహకరించడంపై కలెక్టర్ కు ఎన్నికల కమీషన్ కు ఫిర్యాదు చేయనున్నట్లు



రామగిరి బీఆరెస్ నాయకులు తెలిపారు

# పరిగి,సాధన మల్టీస్పెషాల్టీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 (నవభూమి):** వికారాబాద్ జిల్లా పరిగి మండల పరిధిలోని రాఘవపూర్ గ్రామంలో సాధన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆసుపత్రి ఎండి బంగారి రామస్వామి మాట్లాడుతూ ఈ యొక్క వైద్య శిబిరంలో వచ్చిన గ్రామ ప్రజలకి ఉచిత రక్త పరీక్షలు నిర్వహించి, ఉచిత మందులు ఇవ్వడం జరిగింది. ఈ వైద్య శిబిరానికి 85 మందికీ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగింది. ప్రజలకు ఇబ్బందులు వస్తే హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేకుండా మన పరిగి లోనే అన్ని వసతులతో కూడిన సాధన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అతి తక్కువ ఖర్చులతో వైద్య సదుపాయాలు అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కీర్తన, ఆస్పత్రి ఎండి బంగారి రామస్వామి, ఆస్పత్రి సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృత భాషాపై పెరుగుతున్న ఆసక్తి

**దిల్సుఖ్ నగర్ ఫిబ్రవరి 24 (నవభూమి):** తెలంగాణ సంస్కృత భారతీ అనే స్వచ్ఛంద ప్రచార సంస్థ ద్వారా సంస్కృత భాషను జన సామాన్యానికి చేరువ చేసే ఉద్యమంలో భాగంగా ఎన్నో విభాగాలలో శిక్షణా కార్యక్రమములు గత కొన్నేళ్లుగా చేపట్టింది. అందులో భాగంగా దూర విద్యా విభాగము ద్వారా ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిర్వహించే నాలుగు స్థాయిలలో ఆయా కోర్సులకు సంబంధించిన పరీక్షలు నేడు తెలంగాణలో ఏడు కేంద్రాలలో జరుపబడ్డాయి. అందులో ఒకటిగా దిల్సుఖ్ నగర్ విభాగంలో ఈరోజు23/2/25 ఆదివారమున స్థానిక శ్రీ వేంకటేశ్వర కామర్స్ డిగ్రీ కళాశాల కేంద్రముగా ప్రవేశః, పరిచయ శిక్షా, కోవిద అనే పరీక్షలు నిర్వహించడం జరిగింది. సంస్కృత భాషాభిమానులైన పదిహేను సంవత్సరాల పైబడిన వారు యువతీ యువకులు, వృద్ధులు మొత్తం 53 మంది హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి సుమారుగా వేయి మంది చొప్పున ప్రతి ఏటా ఈ పరీక్షలు రాస్తుంటారు. తెలంగాణ దూర విద్యా విభాగ ప్రముఖ్ శ్రీ గిరి హరినాథ్ గారు ప్రత్యేక పర్యవేక్షణాధికారిగా విచ్చేశారు. దిల్సుఖ్ నగర్ పరీక్షా కేంద్ర సంయోజకులు శ్రీ గజ్జల యాదయ్య గారు సరూర్ నగర్ ప్రాంత సంయోజకులు శ్రీ పొన్నగాని ఉపేందర్ గారు, శ్రీ మహిపాల్ రెడ్డి గారు మహోదయ శ్రీ ఉమేష్ త్రివేది వీరంతా కలసి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

**పరిగి, ఫిబ్రవరి 24 (నవభూమి)-** వికారాబాద్ జిల్లా,దోమ మండల పరిధిలోని రాకొండ గ్రామంలో కావలి అమృతమ్మ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చేదడంతో వారి కుంటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయనిది 8 వేయిల ఐదు వందల చెక్కును ఆమె భర్త అయినా కావాలి వెంకటయ్య కు అందజేశారు. అలాగే రాకొండ గ్రామానికి అనుసంధానమైన రాకొండ తాండకి చెందిన దేవమ్మ ఆరోగ్యం బాగాలేకపోవడంతో చికిత్స కొరకు మాజీ సర్పంచ్ లక్ష్మయ్య 50 వేల రూపాయల సీఎం సహాయ నిది చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు కే చంద్రయ్య, శ్రీనివాస్, పండు నాయక్ పాల్గొన్నారు



# రాత్రి సమయాలలో ఇసుక బకాసురుల బరితెగింపు

- రాత్రి సమయాల్లో అక్రమంగా ఇసుక రవాణా
- రాజకీయ నాయకుల అండదండలతో దందాలు చేస్తున్నారని అనుమానాలు
- పగలు రాత్రి అని తేడా లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ ఇండ్ల ముందు ఇసుక డంప్‌లు
- చోద్యం చూస్తున్న మండల అధికారులు







**పరిగి ఫిబ్రవరి24 (నవభూమి )** రాత్రి వేళలో ఇసుక బకాసురులు అక్రమంగా ఇసుకను తరలిస్తూ ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతున్నారు.ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం తమకేమీ తెలియనట్టు వ్యవహరిస్తున్నారని పలు ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. వికారాబాద్ జిల్లా దోమ మండల కేంద్రంలోని అలాగే చుట్టుపక్కల గ్రామాల్లో అక్రమంగా ఇసుకను తరలించి తమ తమ ఇండ్ల ముందు డం ప్ చేసుకుంటున్నారు. ఓ పక్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్రమ ఇసుకపై ఉక్కు పాదం మోపాలని అక్రమ ఇసుక రావణా తరలిస్తే కఠినమైన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు చెప్తున్నా అవి ఏమాత్రం లెక్క చేయకుండా మండల అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు స్థానికులు ఆరోపిస్తున్నారు .కావున ఇకనైనా మండలాధికారులు ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**రాత్రికి రాత్రి ట్రాక్టర్ల కొద్దీ అక్రమ ఇసుక రవాణా :** దోమ మండల పరిధిలోని దిర్సం పల్లి గ్రామానికి ఆమడ దూరంలో ఉన్న వాగులో నుంచి రాత్రి వేళలో ఇసుకను మాయం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాములు గౌడ్ ఆరోపించారు. దిర్సం పల్లి గ్రామం లో పక్కనే ఉన్న వాగు లో నుంచి రాత్రి సమయంలో తమ ఇష్టానుసారంగా వాగులోనుంచి ఇసుకను తరలిస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నిరేతిన్నట్లు వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాములు గౌడ్ పేర్కొన్నారు . ఉన్నంత అధికారులు వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

## గణేష్ కుంట తండా, ఉత్సవాలకు రూ:40000

# ఆర్థిక సహాయం అందించిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**రాయపర్తి ఫిబ్రవరి 24 (నవభూమి):** రాయపర్తి మండలం,గణేష్ కుండా తండా గ్రామానికి చెందిన,గ్రామస్తులు త్వరలో జరగనున్న దుర్గమ్మ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని ఆహ్వానించగా,అందుకు సానుకూలంగా స్పందించి ఉత్సవ ఏర్పాట్లకై హనుమన్ల ఝాన్సీ- రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ ట్రస్ట్ ద్వారా రూ,,40000 విరాళం అందించిన హనుమన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గణేష్ కుండ తండా,గ్రామంలో త్వరలో జరగనున్న, బొడ్రాయి ప్రతిష్టాత్మనా,హనుమాన్ పండగ, మరియు దుర్గమ్మ ఉత్సవాలు, ఉన్నందున, ఆలయాల అభివృద్ధికి మరియు ఉత్సవ ఏర్పాట్లకై,విరాళం అందించిన,నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి కి గ్రామవాసులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో బిమండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,వర్ధనపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్రా మల్లయ్య,మండల ముఖ్య నాయకులు మునావత్ రవి, గ్రామ పార్టీ అధ్యక్షులు మునావత్



శ్రీనివాస్, స్థానిక నాయకులు మునావత్ హరిలాల్,ఈర్య ,మునావత్ రఘు,మునావత్ సుధాకర్,మునావత్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులారా ఆశీర్వదించండి

- మీ సమస్యలపై శాసనమండలిలో గళం వినిపిస్తా
- మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



**మెదక్ ప్రతినిధి నవభూమి-** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు నుండి నిరుద్యోగ సమస్య రాష్ట్రంలో కొనసాగుతుందని ఇప్పటికైనా పట్టభద్రులారా కళ్లు తెరిచినన్ను మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు ఆశీర్వదించండి అని కోరారు. సోమవారం పట్టణంలోని సాయి బాలాజీ గార్డెన్ లో పట్టభద్రుల ఆత్మీయ సమావేశం జిల్లా నాయకులు సత్యనారాయణ రెడ్డి, బుచ్చి బాబు,సంతోష్ రెడ్డి, నర్సింహులు, సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థి కి మద్దతుగా మాట్లాడుతూ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు రావలసి ఉండగా అనివార్య కారణాలవల్ల రాలేక పోయారని కావున చరవాణి ద్వారా మాట్లాడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు నుండే పట్టభద్రులకు ఎలాంటి అవకాశాలు లేక నిరుద్యోగంలో మగ్గుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పాటు అయి 14 నెలల్లో ఇప్పటివరకు ఎలాంటి సహకారం అందించకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేను 2002 నుండి తెలంగాణ ఉద్యమంలో పాల్గొంటున్నానని ఆనాటి నుండి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో నిరుద్యోగులకు సహాయ సహకారాలు అందిస్తూ అనేక సేవలు చేస్తున్నానని గుర్తు చేశారు. స్వతంత్ర అభ్యర్థిగా నేను ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరుద్యోగ సమస్యపై ముందుకు వెళుతున్నానని కావున శాసని మండలిలో తన గొంతుకను వినిపించే అవకాశం కల్పించాలని వారు కోరారు. నేడు జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో కామన్ మ్యాన్ నుండి బిజినెస్ మాన్ వరకు పోటీ జరుగుతుందన్నారు. ముఖ్యంగా మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రులు 47 నంబర్ పై మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని గెలిపించాలని ఆయన కోరారు

# డిజిటల్ తరగతుల ల్యాబ్‌ను ప్రారంభించిన ట్రైనీ కలెక్టర్ ఉమా హారతి





**పరిగి,ఫిబ్రవరి 24 (నవభూమి)–** దోమ మండల పరిధిలోని బొంపల్లిలో ప్రాథమిక పాఠశాలలో 3 నుంచి 5వ తరగతుల విద్యార్థులకు సాంకేతిక విద్యను అభ్యసించుటకు ఏ (ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్) డిజిటల్ తరగతుల భోదనను కంప్యూటర్ ల్యాబ్ ను జిల్లా ట్రైని కలెక్టర్ ఉమా హారతి ప్రారంభించారు. మన ప్రభుత్వం రాష్టం లోని ఆరు జిల్లాలలో ప్రతి జిల్లా నుండి ఆరు పాఠశాలలను ఎంపిక చేసి పైలట్ ప్రాజెక్టు కార్యక్రమని సోమవారం ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ ఉమా రాతి మాట్లాడుతూ చదువులో వెనకబడిన విద్యార్థులను గుర్తించి వారికి కంప్యూటర్ ఆధారంగా సులువుగా నేర్చుకొనుటకు,విద్యార్థులు చేసే తప్పులను కూడా కంప్యూటర్ గుర్తించి, సరైన విదంగా నేర్చుకునుటకు ఎంతగానో దోహదపడుతుందని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏ ఎస్ ఓ రమేష్, మండల విద్యాధికారి వెంకట్, ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎండీ షఫీ,ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో నరేందర్, ఆర్ ఐ సురేందర్, పంచాయతీ కార్యదర్శి మీనా, స్కూల్ ఛైర్పర్సన్ నసీమ ,సిఆర్పి వెంకటేష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# హిమాచల్ స్పోర్ట్స్ మీట్‌కు వీపనగండ్ల వాసులు ఎంపికపై గ్రామ నాయకులు పెద్దలు హర్షం



**వీపనగండ్ల ఫిబ్రవరి 25 నవభూమి–** సికింద్రాబాద్ జింఖానా క్రీడా స్థలంలో స్టేట్ గేమ్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ స్పోర్ట్స్ అసోసియేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో వీపనగండ్ల గ్రామానికి చెందిన పల్లె రఘునాథ్ రెడ్డి 1500 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానంలో జెట్టి సూర్యనారాయణ, విష్ణు ద్వితీయ స్థానంలో విజేతలుగా నిలిచారు. షాట్ పుట్ క్రీడలో డి కృష్ణయ్య ద్వితీయ స్థానంలో విజేతలుగా నిలిచి హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో జరిగే స్పోర్ట్స్ మీట్ కు ఎంపికయ్యారు. విజేతలకు గ్రామ నాయకులు ప్రజలు గ్రామ పెద్దలు అభినందలు తెలిపారు

# వనపర్తి జిల్లా జట్టుకు కబడ్డీ పోటీలో తృతీయ స్థానం: రాష్ట్ర కబడి అసోసియేషన్ సభ్యులకు ఘనంగా సత్కరించారు



**వీపనగండ్ల, ఫిబ్రవరి 25 నవభూమి–** వికారాబాద్ జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలలో వనపర్తి జిల్లా కబడ్డీ జట్టు తృతీయ స్థానం నిలిచినట్లు జిల్లా అసోసియేషన్ అసోసియేషన్ కార్యదర్శి మండ్ల కురుమయ్య త తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, క్రీడాకారులు గెలుపు కోసం కృషి చేయడం అభినందనీయమని అలాగే ఈ కృషిలో భాగంగానే తృతీయ స్థానం గెలుపు పొందాలని ఉన్నారు. జరగబోయే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో జిల్లా జట్టును ప్రథమ స్థానంలో విజేతలుగా నిలవడానికి మా వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి, మండ్ల కురుమయ్య ను జ్ఞాపికతో సత్కరించారు.

# శ్రీశైల క్షేత్రానికి ఇరుముడితో బయలుదేరిన కల్వరాల్ల శివ స్వాములు

**వీపనగండ్ల ఫిబ్రవరి 25 నవభూమి–** వీపనగండ్ల మండల కేంద్రంలో కల్వరాల గ్రామంలో శివ దీక్షను ఆచరించిన శివ స్వాములు మహాశివరాత్రి ని పురస్కరించుకొని శ్రీశైలం మల్లన్నకు ఇరుముడిని సమర్పించడానికి శివ దీక్ష చేపట్టిన భక్తులు మండల పరిధిలోని కల్వరాలనుంచి సోమవారం బయలుదేరి వెళ్లారు.శివ స్వాములు మండలం రోజులు ఉపవాస దీక్షతో శివమాలను ధరించి స్థానిక శివాలయంలో ఇరుముడి ధారణ చేశారు.మొదటగా శివాలయంలో శివ స్వాములు భక్తిశ్రద్ధలతో శివలింగానికి పంచామృతాభిషేకం నిర్వహించారు. శివ స్వాములు గోత్రనామాలతో పూజలు నిర్వహించి ఇరుముడి బస్తాలో మల్లికార్జున స్వామికి సంబంధించిన పూజా సామాగ్రి పసుపు, కుంకుమ, గంధం, విభూతి, కర్పూరం, టెంకాయలు, బియ్యం, బిల్వదళాలు తో పూజలు నిర్వహించి ఇరుముడి పూజా కార్యక్రమాన్ని గురు



స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. పాదయాత్రగా బయలుదేరుతున్న శివ స్వాములకు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ, కుటుంబ సభ్యులు గ్రామస్తులు మధ్య వీడుకోలు పలికారు





# చెన్నూరులో రోడ్డు ఎక్కిన పత్తి రైతులు


## వెంటనే పత్తి కొనుగోలు చేయాలని రాస్తారోకో





**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి ఫిబ్రవరి 24 (నవభూమి):** మంచిర్యాల జిల్లాలో పత్తి కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ రైతులు మరోసారి రోడ్డు ఎక్కారు. చెన్నూరు పట్టణంలోని పద్మా నగర్ కాటన్ మిల్లు దగ్గర సిసిఐ పత్తి కొనడం లేదని రైతులు రహదారిపై బైఠాయించి నినాదాలు చేస్తూ రాస్తారోకో చేశారు. ఎమ్మెల్యే, ఎంపీ ప్రభుత్వం తో మాట్లాడి కొనుగోలు ప్రారంభించారని, దీంతో రెండు మూడు రోజులు కొనుగోళ్లు జరిపి మళ్లీ కొనుగోళ్లు నిలిపివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కుందారం అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచారం





**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి ఫిబ్రవరి 24 (నవభూమి ):** మంచిర్యాల రేంజ్ పరిధిలోని జైపూర్ మండలం లో ఉన్న కుందారం అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తోంది.అటవీ అభివృద్ధి సంస్థ( టీజీ ఎఫ్ డీసీ )కు చెందిన నీలగిరి ప్లాంటేషన్ లో సంచరించిన పెద్ద పులి పాదముద్రలను సోమవారం మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా జైపూర్ క్రాస్ రోడ్ నుంచి ఆరెపల్లి ఘటం మీదుగా కుందారం వరకు ఉన్న అటవీ ప్రాంతం మార్గంలో ఎవరూ వెళ్ళవద్దని చెప్పారు. కుందారం సమీపంలో ఉన్న నీలగిరి ప్లాంటేషన్ లు,అటవీ ప్రాంతం లో ఈ పెద్దపులి సంచరిస్తోంది.సమీప పంట పొలాలకు వెళ్లే ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా మంచిర్యాల, చెన్నూర్ రేంజ్ లకు అటవీ సెక్షన్,బీట్ అధికారులు భగవంత్ రావు,భీమయ్య ,సతీష్, శ్రీధర్, వాచర్లు సాయికిరణ్, రాకేష్ లు అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచరించిన ప్రాంతంలో తిరుగుతూ దానికి ఎలాంటి అపాయం జరగకుండా రక్షణ చర్యలు చేపట్టారు